# <u>మా తెలుగు తల్లికి మల్లెపూదండ</u>

**రచన:** శ్రీ శంకరంబాడి సుందరాచారి
**సంగీతం:** R. సుదర్శనం
**రాగం:** ఆభేరి
**గానం:** శ్రీమతి టంగుటూరి సూర్యకుమారి

మా తెలుగు తల్లికి మల్లెపూదండ
మా కన్నతల్లికి మంగళారతులు
కడుపులో బంగారు కనుచూపులో కరుణ ____ 2
చిరునవ్వులో సిరులు దొరలించు నా తల్లి. || మా తెలుగు తల్లికి ||

గలగలా గోదారి కదలిపోతుంటేను ____ 2
బిరబిరా క్రిష్ణమ్మ పరుగులిడుతుంటేను
బంగారు పంటలే పండుతాయి ____ 2
మురిపాల ముత్యాలు దొరలుతాయి. || మా తెలుగు తల్లికి ||

అమరావతి నగర అపురూప శిల్పాలు ____ 2
త్యాగయ్య గొంతులో తారాడు నాదాలు
తిక్కయ్య కలములో తియ్యందనాలు
నిత్యమై నిఖిలమై నిలచి వుండేదాక

రుద్రమ్మ భుజశక్తి, మల్లమ్మ పతిభక్తి
తిమ్మరసు ధీయుక్తి, కృష్ణరాయని కీర్తి
మా చెవుల రింగుమని మారుమ్రోగేదాక
నీ పాటలే పాడుతాం, నీ ఆటలే ఆడుతాం
జై తెలుగు తల్లి, జై తెలుగు తల్లి.